క్లుప్తంగా

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ.50లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో వెనుకబడిన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీభవాని పవన్‌కుమార్, ఎంపీడీఓ రాజు, సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపీటీసీ సదానందం, వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని వినతి



త్రిపురారం : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న క్రాంతి కుమార్

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ అదే గ్రామానికి చెందిన ఇరిగి కాంత్రి కుమార్ త్రిపురారం మండల కేంద్రానికి వచ్చిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ పెద్దదేవులపల్లిలో ఎస్సీ కుటుంబాలు అధికంగా ఉన్నా ఇప్పటి వరకు ఎస్సీ రిజర్వేషన్ రాలేదన్నారు. రోటేషన్ పద్ధతిని పరిగణలోకి తీసుకొని వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మరి కోటేష్ తదితరులు ఉన్నారు.

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనపై అవగాహన



విశ్వకర్మ యోజనపై అవగాహన కల్పిస్తున్న బీజేపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : చేతి వృత్తులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న వారికి నైపుణ్యవృద్ధిని గుర్తించి ఆర్థిక ప్రగతి కోసం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనపై బీజేపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, చిలుకూరి శ్యాం మాట్లాడారు. శిక్షణ సమయంలో రూ.500లు, వృత్తికి సంబంధించిన పనిముట్లు కొనుగోలుకు రూ.15వేలు, రూ.3లక్షల వరకు నామమాత్రపు వడ్డీతో రుణ సదుపాయాన్ని పూచీకత్తు లేకుండా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల అభిలతో పాటు పలువురు నాయకులు తదితరులున్నారు.

విచారణ చేసి చర్యలు తీసుకోవాలి

కొండమల్లేపల్లి : మతం పేరుతో వివాదాలకు కారణమవుతున్న వ్యక్తిపై పోలీసులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని యునైటెడ్ క్రిస్టియన్ సర్వీస్ సొసైటీ మండలాధ్యక్షుడు ఆర్.జక్కరయ్య కోరారు. గురువారం స్థానిక పాల శీతలీకరణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల నూతన గృహ ప్రవేశం సందర్భంగా మత పెద్దలతో ప్రార్థనలు చేస్తుండగా కోల్‌ముంతలపహాడ్ గ్రామానికి చెందిన నెల్లికంటి గోపి అనే వ్యక్తి ఫొటోలో తీసి తమ ఆచారాలకు ఆటంకం కలిగించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వంశిరాజ్, మార్క్, ఎలిషి, షాలెంరాజు, సుధాకర్, ఎలస్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీఅనఘాష్టమి సామూహిక వ్రతాలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రైల్వే కాలనీలోని శ్రీ సాయిదత్తా ఆశ్రమంలో గురువారం శ్రీ అనఘాష్టమి వ్రతాలు సామూహికంగా నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి సామూహిక వ్రతాలను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షులు ప్రతాఫ్, మట్టయ్య, పోమన్న, జానకి రాముడు, అంజిబాబు, విక్రమ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు

పెద్దవూర : రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా గురువారం మండలంలోని కొత్తలూరు గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మొదటిసారి వచ్చిన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలకగా, నాయకులు పూల దండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగారెడ్డి, రాజ్‌కుమార్, ఎంపీడీఓ విజయకుమారి, సర్పంచ్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : వచ్చే వంద రోజుల్లో ప్రజలకు హామీ ఇచ్చిన అన్ని గ్యారంటీలను అమలు చేస్తామని నాగార్జునాసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చేపూరు, తేనపల్లి, పిట్టలగూడెం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రామచంద్రారెడ్డి, ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్, గ్రామ సర్పంచ్ రాములమ్మ రామచంద్రం, సర్వయ్య, జగదీశ్వర్‌రెడ్డి, అంబేద్కర్, యాదగిరి, లక్ష్మారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించి గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ నర్సింహా, తహసీల్దార్ దివ్యారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, సురేష్, నాయకులు పాల్గొన్నారు. మండల పరిధిలోని కొల్‌ముంతలపహాడ్, కొర్రోనితండా గ్రామపంచాయతీలలో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. మొత్తంగా 2680 దరఖాస్తులను స్వీకరించినట్లు తహసీల్దార్ దివ్యారెడ్డి, ఎంపీడీఓ బాలరాజురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

త్రిపురారం : కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. గురువారం మండలలంలోని త్రిపురారం, పెద్ద దేవుల పల్లి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిపురారంలో గ్రామంలో పంచాయతీ వద్ద ప్రజా పానల కార్యక్రమానకి ఆయన హాజరై అధికారులతో కలిసి అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. అలాగే మండల కేంద్రానికి చెందిన మీసాల రాములు గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో స్థానిక కాంగ్రెస్ నాయకులతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మీసాల రాములు ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రెడ్డి, సోమయ్య, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.



వేములపల్లి : శెట్టిపాలెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్



పెద్దవూర : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి

వేములపల్లి : పార్టీలకతీతంగా గ్రామాల్లోని అందరూ కలిసి గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోని పథకాలకు నిజమైన లబ్ధిదారులను ఎన్నుకుని, గ్రామాభివృద్ధికి కృషిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బీఎల్ఆర్) అన్నారు. గురువారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంతోపాటు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ఎంపీపీ పుట్టల సునీతతో కలిసి పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మజ్జిగపు పద్మ, మల్లయ్యయాదవ్, ఎంపీటీసీలు వీరయ్య, చైతన్య, ఎంపీడీఓ జానయ్య, డిప్యూటీ తహసీల్దార్ నిర్మలాదేవి, డీసీసీ వైస్ చైర్మన్ రావు ఎల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మండలంలోని కాల్వపల్లి గ్రామంలో నిర్వహించిన ఆరు గ్యారంటీల అమలు కోసం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్, ఎంపీఓ వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శి లావణ్య, నాయకులు పాల్గొన్నారు.

అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఖాజా అస్గర్‌ఆలీ అన్నారు. ప్రజాపాలనలో భాగంగా గురువారం మండలంలోని చింతలపాలెం, నాగార్జునపేట, నాయకునితండా, కిచ్యతండా, తిమ్మయ్యపాలెం గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తూలను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మంగమ్మరామలింగయ్య, కొండా, కోటమ్మ, కనికి, పాండు పాల్గొన్నారు.

చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించి గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కోరారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంతో పాటు కుర్రంపల్లి, నసర్లపల్లి, ఉప్పరపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. చింతపల్లిలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసల్దార్ శంషొద్దీన్, ఎంపీపీ భవాని పవన్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ అర్షద్, ఆర్ఐ యాదయ్య వివిధ శాఖల పాల్గన్నారు.

నిడమనూరు : ప్రజాపాలన కార్యక్రమంలో శుక్రవారం మండలంలోని తుమ్మడం, వల్లభాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి పాల్గొననున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మండలంలోని వెంకటాపురం, సోమోరిగూడెం, ముకుందపురం, నారమ్మగూడెం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, సర్పంచ్‌లు కృష్ణవేణి శ్రీనివాస రెడ్డి, సైదమ్మ, కేవ శంకర్ పాల్గొన్నారు.

భారీగా దరఖాస్తులు

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనో మున్సిపాలిటీలో భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అభయాస్తం గ్యారంటీలకు 48 వార్డుల్లో 36 వేల దరఖాస్తు ఫారాలు పంపిణీ చేయగా ఇప్పటి వరకు 25 వేల 566 మంది దరఖాస్తులు చేసుకున్నారు. మిగిలిన రెండు రోజుల్లో మరిన్నీ దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ పథకాలకు పట్టణం నుంచి మంచి స్పందన ఉందన్నారు. ఈనెల 28వ తేదిన 2399, 29వ తేదిన 6103, 30వ తేదిన 5742, జనవరి 2వ తేదీన 4842, 3వ తేదిన 3609, 4వ తేదిన 2871 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.



కొండమల్లేపల్లి : దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

మాడుగులపల్లి : మండలంలోని బొమ్మకల్లు, పూసలపహాడ్, ధర్మపురం గ్రామాల్లో గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించి ఆరు గ్యారంటీల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మూడు గ్రామాల నుంచి వెయ్యికిపైగా దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమీరొద్దీన్, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఎంపీఓ రవికుమార్, సర్పంచులు చింతరెడ్డి మహేశ్వరి, మారుతి వెంకట్ రెడ్డి, చేపూరి నిర్మల వ్యవసాయాధికారులు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

చందంపేట : ఆరు గ్యారంటీ పథకాల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనలో అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి కోరారు. గురువారం మండలంలోని యల్మలమంద గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజాలన పాలన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తిమ్మాపురంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ప్రజలు ఆరు గ్యారెంటి పథకాలకు సంబంధించి దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లచ్చిరాంనాయక్, ఎంపీటీసీ కోటి, కోఆప్షన్ సభ్యులు సాధిక్, అధ్యక్షుడు బద్యానాయక్, తహసీల్దార్ రాములు, నాయకులు బస్వారెడ్డి, వెంకటయ్య, సురేందర్‌రెడ్డి, ఆంజనేయులు, రామకృష్ణ, ఎంపీఓ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాడుగులపల్లి : ధర్మపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీఓ, సర్పంచ్ మహేశ్వరి



చందంపేట : దరఖాస్తులు పరిశీలిస్తున్న జాలె నర్సింహారెడ్డి



మిర్యాలగూడ : కాల్వపల్లిలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న సైదులు



తిరుమలగిరి : చింతలపాలెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్

అర్హులందరికీ పథకాలు అందించాలి

మిర్యాలగూడ : అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం పథకాలను అందించాలని సీపీఎం మండల కార్యదర్శి వినోద్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం దామరచర్ల మండలంలోని నర్సాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డులు అందించకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతుభరోసా, పింఛన్లు పైరవీలు, మధ్యవర్తులు లేకుండా అందించాలన్నారు. కార్యక్రమంలో పాపానాయక్, విజ య్, బాలు, హుస్సేన్, గోపాల్, అరుణ పాల్గొన్నా రు.

దరఖాస్తులు కంప్యూటరీకరణ చేయాలి

అడవిదేవులపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే కంప్యూటరీకరణ చేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ అన్నారు. గురువారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్స్ ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 6న దరఖాస్తుల స్వీకరణ సాయంత్రం 5గంటల వరకు ముగుస్తుందన్నారు. ప్రతి దరఖాస్తును కంప్యూటరీకరణ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ సురేష్‌బాబు, ఎంపీడీఓ మసూద్ అహ్మద్, షరీఫ్, ఆర్ఐ ఠాగూర్ రామకృష్ణ పాల్గొన్నారు.

ఆడపిల్లలకు చదువే ఆయుధం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న ఆఘాయిత్యాలను అధిగమించాలంటే చదువునే ఆయుధంగా మలుచుకొని ముందుకు సాగి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని ఐసీడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. 'బేటీ బచావో, బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పద్మావతి మాట్లాడుతూ మహిళలపై లైంగికవేధింపులకు పాల్పడటం చట్టరీత్య నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ కవిత, ఉపాధ్యాయులు సుల్తానా, పుష్పలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు రమణ, ఝూన్సీ, పుష్ప, కళావతి, పాపమ్మ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలోని తన నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్,పెద్దఅడిశర్లపల్లి జెడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణిఏవిరెడ్డి గురువారం పంపిణీ చేశారు. అనంతరం జెడ్పీ నిధుల కింద మంజూరైన రూ.2లక్షలతో మండల కేంద్రంలో వేయించి రెండు బోర్లను ప్రారంభించించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితా నర్సింహా, ఎంపీటీసీ ఏవీరెడ్డి, పిల్లి సత్యశ్రీయాదగిరి, మధుసూధన్‌రెడ్డి, కలమ్మకర్ణయ్య, నారాయణ, ఉపసర్పంచ్ సుప్రితాశ్రీనివాస్‌రెడ్డి, ధర్మారెడ్డి, సత్యనారాయణ, శంకర్, నరేందర్‌రెడ్డి, వజ్జ శ్రీనివాస్‌రెడ్డి, సహదేవుడు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



మిర్యాలగూడ టౌన్ : యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం(టీఎస్ యూటీఎఫ్) డివిజన్ కమిటీ నూతన క్యాలెండర్‌ను గురువారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తన నివాసంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి జి. నాగమణి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాసాచారి, జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి, ఆడావద్ వెంకన్న, చంద్రశేఖర్, మండల నాయకులు వేదశ్రీ, మధుసూధన్, పాల్వాయి శ్రీనివాస్, ప్రతాఫ్‌రెడ్డి, సైదులు, శివ తదితరులున్నారు.

కొండమల్లేపల్లి : టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, సంజీవకుమార్, నర్సింహా, దేవకుమార్, వెంకట్, నరసింహారావు, మోహన్, జార్జి, గోవర్ధన్‌రెడ్డి, దేవులయ్య పాల్గొన్నారు.

గుర్రంపోడు : టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జ్ హెచ్ఎం ఎం. జ్యోతి, యూటీఎఫ్ జిల్లా నాయకులు అరుణ, శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

డిండి : టీఎస్‌యూటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామారావు, ఉపాధ్యక్షురాలు సుజాత, పవన్, పెంటావతి, శ్రీధర్, అనిత, షాహిన్, సరోజ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

పెద్దవూర : మండలంలోని మల్లెవానికుంట తండా, పూల్యతండాలకు చెందిన రమావత్ పాండు, రమావత్ ఘణ్య, రమావత్ కేశవులు, రమావత్ నాగరాజు, మూడావత్ బుజ్జి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందారు. ఆ కుటుంబాలను గురువారం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్ర శేఖర్‌రెడ్డి, నాయకులు వినయ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరి పాల్గొన్నారు.

చిట్టిప్రోలు రాములమ్మకి నివాళి

హాలియా : రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి మాతృమూర్తి రాములమ్మ ఇటీవల అకాల మృతి చెందింది. గురువారం హాలియా పట్టణంలోని చైతన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చిట్టిప్రోలు రాములమ్మ పెద్దకర్మకు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, మాజీ ట్రికార్ చైర్మన్ రాంచందర్ నాయక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాములమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భగత్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.



పెద్దవూర : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

అయోధ్య అక్షింతలు పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీలో గురువారం పులిమేడు ఆశ్రమ అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పులిమేడు ఆశ్రమం ప్రధాన గురుస్వామి దేశిడి శేఖర్‌రెడ్డి, జానకిరాంరెడ్డి, కిశోర్‌రెడ్డి, , కొండల్, శ్రీను, నరేందర్ చారి, ప్రీతం పాల్గొన్నారు.

డిండి : అయోధ్య రామాలయం నుంచి చేరిన అక్షింతలను గురువారం శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఎంపీటీసీ ఏటి.రాధిక కృష్ణ శ్రీదేవి, పద్మ, లలితమ్మ, రాధిక, కేశవులు పాల్గొన్నారు.

హాలియా : రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ నుంచి అందించిన అయోధ్య అక్షింతలను గురువారం హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో రామతీర్థక్షేత్ర ట్రస్టు సభ్యులు గుర్రం ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు స్వాతి, భాగ్య, అరుణ, లావణ్య, సరిత, కృష్ణవేణి, నరేష్, తదితరులు ఉన్నారు.

సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి

పెద్దఅడిశర్లపల్లి : అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో మూడు నెలకొకసారి ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా అధికారులు తమ తమ ప్రగతి నివేదికలు చదివి వినిపించారు.అనంతరం మరో నెల రోజులలో పదవి ముగించనున్న సర్పంచులను సన్మానించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, ఎంపీడీఓ అజ్మీరాదేవికా, ఎంపీఓ మోహన్‌రెడ్డి, మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

వేములపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంఈఓ బాలాజీనాయక్ అన్నారు. గురువారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో మండలంలోని వేములపల్లి, రావులపెంట, శెట్టిపాలెం, సల్కునూరు, ఆమనగల్లు ఉన్నత పాఠశాలల్లో, కేజీబీవీ పాఠశాలలో 300మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రావులపెంట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భూక్య లక్ష్మణ్, ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, నవీన్‌రెడ్డి, జహంగీర్, రమేష్, సత్యనారాయణ, యోగేశ్వరచారి పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల అభివృద్ధే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల అభివృద్ధే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, మెండె వెంకట్‌లు అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ల, ఊట్లపల్లి, యాద్గార్‌పల్లి, ఆలగడప, షాబునగర్, నందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతోపాటు పట్టణంలోని బకల్‌వాడీ ఉన్నత పాఠశాలలో, కస్తూరిబాలో పదో తరగతి చదువుతున్న 700మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను వారు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, సభ్యులు మహేష్, నవీన్, రామకృష్ణ, జహంగీర్, ప్రధానోపాధ్యాయులు విజయకుమారి, పరమేశ్వరి, ధర్మనాయక్, చాపల శ్రీనివాస్, లక్ష్మీ, తిరుపతి, శ్రీనివాస్, నారాయణరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.



మిర్యాలగూడ : విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు కస్తూరిబా గాంధీ విద్యాలయంలోని పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యకమంలో సభ్యులు శ్రీనివాస్, మహేష్, రామకృష్ణ, పాఠశాల హెచ్ఎం అబ్బాస్ అలీ, విద్యాలయం ఎస్ఓ నాగలక్ష్మితో పాటు ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషిచేయాలి

మాడుగులపల్లి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఎంఈఓ బాలాజీ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) జిల్లా అధ్యక్షుడు ఇరుగు శ్రీరామ్‌తో కలిసి గురువారం ఆ సంఘం డైరీ, క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ మండలాధ్యక్షుడు అనిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.వెంకట్‌రెడ్డి, నోడల్ అధికారి లక్ష్మణ్‌నాయక్, హెచ్ఎం రవినాయక్, ఎమ్మార్సీ సిబ్బంది ధనలక్ష్మి, చారి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

హాలియా : పీఆర్‌టీయూ టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం హలియాలో సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి జానారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు డి వీరారెడ్డి, ఎస్ దుర్గాప్రసాద్, తదితరులు ఉన్నారు.



హాలియా : పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

'చలో పార్లమెంట్' విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : జనవరి 12న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'చలో పార్లమెంట్' ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ కోరారు. ఈమేరకు గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో చలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఉన్నత విద్యపై ప్రమాదకరమైన స్థాయికి చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బుడిగపాక వెంకటేశ్, చరణ్, కొర్ర లక్ష్మణ్‌నాయక్, రమావత్ గోపి, రోహిత్, వికాస్, రాకేశ్, మానస, మహేశ్వరి, లలిత, సంధ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

రాములుకు నివాళి

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన మీసాల రాములు గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. దీంతో గురువారం నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మృతుడు రాములు ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, విక్రమ్, శ్రీను, వెంకటేష్, పండు, అంజి,సైదులు, రవి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్

మాడుగులపల్లి : పేదలకు ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ తరఫున అన్నివిధాలా అండగా ఉంటామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నిమ్మల నవీన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇసుకబావిగూడేనికి చెందిన రాచూరి వీరయ్య గురువారం మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను నవీన్‌రెడ్డి పరామర్శించి అంత్యక్రియల అనంతరం బంధువులకు భోజనాలు ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సీతారాం రెడ్డి, చంద్రశేఖర్, జావిద్‌ఖాన్, అఖిల్, సందీప్, ప్రవీణ్, సతీష్, మదన్ తదితరులు పాల్గొన్నారు.